# ముస్త్యాల లో గ్రామ శాఖ నూతన పాలకవర్గం ప్రమాణ శ్రీకారం

**చేర్యాల డిసెంబర్ 22:**

మండలం లోని ముస్త్యాల గ్రామం లో ఈరోజు గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రమాణ శ్రీకారం చేసిన నూతన పాలక వర్గం సర్పంచ్ గా మిల్లాపురం రజిత వారేష్ ఉపా సర్పంచ్ గా బైకని కమలాకర్,వార్డు సభ్యులు కేసిరెడ్డి వర్షిణి,మర్మముల పూజ, యండి అజహర్,బిరికూరి విజయ,మీసా రవితేజ,సాతెల్లి స్వప్న,చింతల మల్లేశం, బోలుగం పద్మ,చింతల విజయ్ కుమార్, సొంటే శ్రావంతి,బండారి సతీష్,లు చేర్యాల ఎం ఆర్ ఓ ప్రమాణ శ్రీకారం చేపించారు



.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ బోజు నరేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది. మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాలొ గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి వెనక డ్రైనేజీ సమస్యను తీర్చేదెన్నడు..?

**సికింద్రాబాద్, డిసెంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

పద్మారావునగర్ లోని గాంధీ ఆసుపత్రి వెనక వైపు ప్రాంతంలో చాలా రోజుల నుంచి డ్రైనేజీ సమస్య నెలకొన్నప్పటికీ, ఇప్పటి వరకు ఇంకా అది అపరిష్కృతంగా ఉందని బన్సీలా ల్ పేట కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐత చిరంజీవి వాపోయారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి ఆయన సోమవారం పొంగి పొర్లుతున్న డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజాప్రతి నిధులు పొంగిపొర్లుతున్న డ్రైనేజీ ని చూసి, తొందర్లోనే సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చినప్పటికీ ఇంకా పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైన స్థానిక ప్రజాప్రతిని ధులు, సంబంధిత అధికారులు స్పందించి, స్థానికుల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించా లని కోరారు. ఆర్.కృష్ణ,నస్రీన్ బేగం,దీపిక, డేవిడ్, చందన్ లు పాల్గొన్నారు



# ఆకునూరు పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

**చేర్యాల, డిసెంబర్ 22 (సిద్దిపేట పవర్)**

ఆకునూరు గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీఓ అణభేరి ప్రణయ్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్ అధ్య క్షత వహించగా గ్రామ ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకాలు చేశారు. అనంతరం కార్యాలయంలో తమ స్థానంలో కూర్చుని బాధ్యతల్లో చేరారు. సర్పంచ్ కొమ్ము రవి, ఉప సర్పంచ్ కడారి పల్లవి వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్, మొహ్మద్ హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్యలక్ష్మి, స్వర్గం సతీష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ.. కులమత బేధాలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు. వారిని పలువురు శాలు వాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నాడు ఎంపీటీసీ..నేడు సర్పంచ్..

- **పాలనతో గుర్తింపు పొందిన శైలజ శివశంకర్ దంపతులు**

**చేర్యాల, డిసెంబర్ 22 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎలికట్టే శైలజ శివ శంకర్ గౌడ్ నేడు ప్రమాణ స్వీకారం చేశారు.. శివ శంకర్ గతంలో ఎంపీటీసీ గా సేవలు అందించారు, ఇపుడు సర్పంచ్ గా సేవలు అం దించబోతున్నారు..వీరి పాలనను నచ్చి, మెచ్చి ప్రజలే వీరికి పదవులు అందిస్తున్నారు..ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మ కంతో మమ్మల్ని గెలిపించిన మా వీరన్నపేట గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని, వారికి అందుబాటులో ఉంటూ గ్రామంలో ఉన్న అన్నీ సమస్యలు తీరుస్తామని తెలిపారు..ప్రమాణ



స్వీకారం సందర్భంగా వారికి గ్రామ ప్రజలు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# సిద్దిపేటలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం.

**సిద్దిపేట:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట, చిన్నకోడూ రు, నంగునూర్, కొండపాక మండలాలకు చెందిన పెన్షనర్ల దినోత్సవాన్ని శుక్రవారం సి ద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఖజానాధికారి జగదీశ్ మాట్లాడు తూ, పెన్షన్ అనేది ఉద్యోగులు గతంలో చేసిన సేవలకు ప్రతిఫలమని, అది పెన్షనర్ల ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. పెన్ష నర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ జయంత్ కిరణ్ మాట్లాడుతూ, వృద్ధులకు ఎలాంటి



ఇబ్బందులు లేకుండా బ్యాంకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పది మంది సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జైన సత్యం, రా మకిష్టయ్యతో పాటు మండలాల అధ్యక్షులు రాములు, గాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, సుందరయ్య, రాం రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేశం, సుధాకర్, జానకిరాములు, లక్ష్మయ్య, శ్రీనివాస్ తదితర కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు..

**అంగరంగ వైభవంగా సర్పంచుల ప్రమాణస్వీకారం..**

**సిద్దిపేట డిసెంబర్22**

సిద్దిపేట అర్బన్ మండల వ్యాప్తంగా 12 గ్రా మపంచాయతీలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మండల వ్యా ప్తంగా కొత్త పాలకవర్గం కొలువుదీరింది.ఈ సందర్భంగా గ్రామంలో పేరుకుపోయిన సమ స్యలు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో చర్చించారు. ఏన్సాన్పల్లి గ్రామంలో నాగుల స్రవంతి ప్రశాంత్ బాధ్యతలను స్వీకరించగా, మందపల్లి గ్రామంలో పన్యాల అర్చన రెడ్డి, మి ట్టపల్లి గ్రామంలో చింతల శ్రీనివాస్, పొన్నాల గ్రామంలో అమ్ముల వెంకటయ్య, తడకపల్లి గ్రామంలో తోడంగెల వెంకటేష్, కిష్టసాగర్ లో మౌనిక నరేందర్ రెడ్డి, నాంచారు పల్లి గ్రామంలో నరసింహారెడ్డి, బక్రీ చెప్యాల గ్రామంలో జక్కుల శ్రీలత శ్రీనివాస్, వెల్కటూర్ గ్రామంలో లక్ష్మి, బూరుగుపల్లి గ్రామంలో సడిమెల పద్మ బాలయ్య లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎన్నికైన నూతన పాలకవ ర్గాన్ని పలువురు సన్మానించారు.











# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లపై కీలక ముందడుగు

**సికింద్రాబాద్, డిసెంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు 30 శాతం రి జర్వేషన్‌కు మార్గం సుగమం చేసిన కేసులో గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల సర్టిఫైడ్ కాపీని ఇవాళ THCAA అధ్యక్షుడు జగన్‌కు తెలంగాణ హైకోర్టు మహిళా న్యాయవాదులు అధికారికంగా అందజే శారు. ఇది న్యాయవృత్తిలో మహిళలకు రాజ్యాంగ సమానత్వం, న్యాయమైన ప్రతినిధిత్వం దిశగా కీలక మైలురాయిగా నిలిచింది అని సీనియర్ న్యా యవాది డాక్టర్ జి సుభాషిని అన్నారు



# కలవరి అకాడమీ మరో ప్రపంచ రికార్డుకు సిద్ధం

- **కట్టెల పొయ్యి, మట్టి పొయ్యిలపై విద్యార్థుల వంటలు**
- **క్రిస్మస్ సందర్భంగా స్పెషల్ ఈవెంట్**

**సికింద్రాబాద్, డిసెంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

బేగంపేటలోని కలవరి అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డును సాధిం చేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదు ప్రపంచ రికార్డులు సాధించిన ఈ సంస్థ, క్రిస్మస్ సం దర్భంగా 'పరంపరగాట పాకకళ' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించింది.మన తాతలు-ముత్తాతల కాలంలో వాడిన సంప్ర దాయ వంటక విధానాలను నేటి యువతరాని కి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఓ ప్రత్యేక ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో 104 మంది విద్యార్థులు 104 రకాల పురాతన సంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రేక్ష కులను ఔరా అనిపించారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి గ్యాస్ స్టవ్‌లు ఉపయోగించకుండా కేవలం కట్టెల పొయ్యి, పొట్టు పొయ్యి, మట్టి పొయ్యి, ఇసుక, సాల్టు వంటి ఆనాటి సహజ వనరులతోనే వంటకాలను సిద్ధం చేయడం విశేషం. ఆనాటి కాలంలో ఆయిల్ లేకుండానే వంటకాలు ఎలా తయారు చేసేవారో అదే విధానాన్ని విద్యార్థులు పరిశోధించి అమలు చేశారు.ప్రపంచంలో ఇప్పటివరకు ఇలాంటి సంప్రదాయ వంటకాల కార్యక్రమం ఎక్కడా నిర్వహించలేదని కలవరి అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు.





సంప్రదాయ పాకకళను భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రయత్నం చేప ట్టినట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన చెఫ్ మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యా ర్థులు వంటకాలు తయారు చేసిన విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన వారు, వారి ప్రతిభను మెచ్చుకుని అభినందనలు తెలిపారు.

# రా.సా.భ.స గా జగదేవపూర్ సర్పంచ్ ప్రమాణ స్వీకరం

- కుర్చీలు విషయం లో కొదిసేపు కాంగ్రెస్ వర్సెస్ బీ ఆర్ మధ్యాహ్న నువ్వా నేనా
- స్థానిక యస్ ఐ కృష్ణ రెడ్డి చొరవతో కాంగ్రెస్ బీ ఆర్ యస్ నాయకులకు నచ్చచెప్పడంతో సద్దు మనిగింది



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

స్థానిక జగదేవపూర్ లో కాంగ్రెస్ బీ ఆర్ యస్ నాయకుల మధ్యన కుర్చీల విషయం లో ఘర్షణ.. స్థానిక యస్ ఐ కృష్ణ రెడ్డి జోక్యం తో ఇరువర్గాలు శాంతించారు.

**జగదేవపూర్ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం**

జగదేవపూర్ మండల కేంద్రంలోని జగదేవపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ వార్డు సభ్యులు మొదటగా స్థానిక ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు కార్యకర్తలతో నిర్వహించి అక్కడి నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తో వచ్చారు. అక్కడ మహనీయుల విగ్రహాలకు పూల దండాలు వేసి నివాల్పించారు. మహనీయులను మమందరం మరచిపోకుండ ఉండాలని వారి అడుగు జాడల్లో వారిని స్మరించు కోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ర్యాలీతో గ్రామ పంచాయతీకి చేరుకొని గ్రామ ప్రత్యేక అధికారి డి యల్ పివో ఈవో రామిరెడ్డి నూతన పాలక వర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి యఫ్ డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# వెంకటస్వామి 11 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సిద్దిపేట పవర్ హైదరాబాద్ డిసెంబర్ : 22**

వెంకటస్వామి 11 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై వున్నా కాకా విగ్రహానికి ఘన నివాళులు అర్పించి అనంతరం వెంకటస్వామి అంబేద్కర్ కాలేజీలో నిర్వహించిన కాకా వర్ధంతి సంస్మరణ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట 37 వ కౌన్సిలర్ సాకి ఆనంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, యూత్ నాయకులు పయ్యావుల సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







# బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' మలబార్ గోల్డ్ & డైమండ్స్ సిద్దిపేట స్టోర్ లో ప్రారంభం.

- డైమండ్ షో డిసెంబర్ 20 నుండి జనవరి 26 వరకు

**సిద్దిపేట(సిద్దిపేట పవర్):**

పెళ్లి వేడుకలను మరింత వైభోగంగా మార్చేందుకు ప్రపంచ ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ మలబార్ గోల్డ్ & డైమండ్స్ సిద్ధమైంది. తన ప్రతిష్టాత్మక ప్రదర్శన 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' ఎడిషన్‌ను సిద్దిపేట లో స్టోర్‌లో ఘనంగా కస్టమర్ల సమక్షంలో ప్రారంభిచారు ఈ ప్రదర్శన, భారతీయ వివాహ సంప్రదాయాల వైవిధ్యాన్ని మరియు పెళ్లి ఆభరణాల అద్భుత పనితనాన్ని కళ్ళకు కట్టినట్లు చూపనుంది. ఈ ప్రదర్శనలో ప్రధానంగా దక్షిణ భారత పెళ్లి సంప్రదాయాల సంపన్నతను ప్రతిబింబించే ఆభరణాలకు పెద్దపీట వేశారు. ఆలయ శైలి డిజైన్లు, ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి ఈ కార్యక్రమంలో కస్టమర్లు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో, స్టోర్ హెడ్ షారిక్ షరాఫ్, మేనేజర్ శివ, మార్కెటింగ్ విభాగం నుండి వజీద్. ప్రారంభించారు.



# ప్రజలే నా దేవుళ్ళు గ్రామంలో అందరూ సామానులే

- దౌలాపూర్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కుకునూరి కృష్ణ
- గ్రామ ప్రజలందరూ సమానులే
- పార్టీల విభేదాలకు తవివ్వకుండ సమానంగా ఉండాలి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం దౌలాపూర్ సర్పంచ్ గా కుకునూరి కృష్ణ ఉప సర్పంచ్ పోకల రాంచంద్రం వార్డు సభ్యులు సోమవారం డి యల్ పివో లత ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు తమకు అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు అన్నా తమ్ముళ్లకు అక్క చెల్లమ్మలకు సబ్బండ వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏలేక్షన్లు ఐదు ఐడెండ్లకు ఒక్కసారి వస్తూ పోతు ఉంటాయని మన గ్రామ అభివృద్ధి పైన ఉండాలని గ్రామంలో అందరూ సమానులే అని గ్రామ సమస్యలు పరిష్కారం అయ్యో విధంగా కలసి కట్టుగా కృషి చెయాలనీ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి నా ద్యేయమని అన్నారు. ఈ కార్యక్రమం లో చిలుకూరి మహేందర్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ సతీష్ గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



